సికిల్ సెల్ ఎనీమియా నిర్మూలనే ధ్యేయంగా కృషిచేయాలి

జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ పిలుపు

విశాలాంధ్ర-బెలగాం : సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలనే ధ్యేయంగా కృషి చేయాలని కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. ప్రపంచ సికిల్ సెల్ వ్యాధి దినోత్సవం సందర్భంగా గురువారం సాయంత్రం కలెక్టరేట్ లో సికిల్ ఎనీమియాకు సంబంధించి పోస్టర్స్ ను వైద్యాధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రక్తహీనతకు సంబందించిన వ్యాధి లక్షణాల ద్వారా త్వరగా గుర్తించి నిర్ధారణ పరీక్షలు జరిపి వ్యాధి తీవ్రత చెందకుండా పర్యవేక్షణ చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. జిల్లాలో 1,36,361 సికిల్ సెల్ నిర్ధారణ పరీక్షలు జరపగా 287 మందికి సికిల్ సెల్ ఎనీమియా గుర్తించారు. వ్యాధిగ్రస్తులు హైడ్రాక్సీ యూరియా, ఫోలిక్ యాసిడ్ మాత్రలను నిర్దేశించిన ప్రకారం తీసుకునేలా వైద్య సిబ్బంది ఎప్పటికపుడు పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రజల్లో అవగాహన పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. పద్మావతి, జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ టి. జగన్ మోహనరావు, డాక్టర్ ఎం. వినోద్ కుమార్, నేచర్ ఎన్జీఓ ప్రతినిధులు పాల్గొన్నారు.

పిఏసిఎస్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి : ఏఐటియుసీ

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్/బెలగాం: జిల్లా కోపరేటివ్ ఆఫీసర్ తీరుపై నిరసన వ్యక్తంచేస్తూ జిల్లాలోని 34 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలలో (పిఏసిఎస్) విధులు నిర్వహిస్తున్న 102మంది సిబ్బంది తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం జిల్లా డిసిసిబి కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఎబిటియుసి పార్వతీపురం మన్యం జిల్లా కార్యదర్శి ఆర్వీస్ కుమార్, ఉమ్మడి జిల్లాల పిఏసిఎస్ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు ఆర్.సత్యారావు మాట్లాడుతూ జిల్లాలోని పిఏసిఎస్ ఉద్యోగుల జీతాలకు బదులుగా అడ్వాన్సులు ఇవ్వడాన్ని అధికారుల నిరంకుశత్వాన్ని నిరసిస్తున్నామన్నారు. జిల్లాలో 34 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలలో పిఏసిఎస్‌లలో 102మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారని, వారికి జీఓ నంబరు 36 ప్రకారం హెచ్ఆర్ పాలసీ వసూలు చేయాలని, 2019 నుంచి 2024 వరకు వేతన సవరణ జరిపి కొత్త జీతాలు నిర్ణయించాలని, ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 60 ఏళ్ల నుంచి 62 ఏళ్లకు పెంచే విధంగా డిఎల్ఎసిలో తీర్మానించాలని, మార్చి 1,2019 తరువాత విధులను నిర్వహిస్తున్న సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. పెండింగ్ లో ఉన్న జీతాలను తక్షణమే చెల్లించాలన్నారు. రెగ్యులర్ సిబ్బందిని పిఏసిఎస్ లో ఖాళీగా ఉన్న సిఇఓ పోస్టులకు ఎంపిక చేసి ఖాళీలను సీనియారిటీ ప్రకారం భర్తీ చేయాలన్నారు. ప్రస్తుతం డిసిసిబి సిఇఓఇచ్చిన డిఎ సర్కులర్ ప్రకారం నేటి వరకు డిఎ అమలు కాలేదని, వెంటనే అమలు చేయాలన్నారు. మన్యం జిల్లాలో పిఏసిఎస్ ఉద్యోగులకు అడ్వాన్సు రూపంలో చెల్లించడం చట్టవిరుద్ధమని అందుకే జీతాలు చెల్లించేందుకు తక్షణమే ఆదేశాలు జారీ చేయాలని, రావాల్సిన వేతన సవరణలు పూర్తి చేసి కొత్తజీతాలు నిర్ణయించాలని డిమాండ్ చేసారు. జిల్లా సహకార సంఘ అధికారి ఉద్యోగుల పట్ల కఠిన వైఖరి అవలంబిస్తున్నారని,జీతాలను అడ్వాన్సుల కింద చెల్లిస్తున్నారని, రకరకాలుగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఉద్యోగులను వేధిస్తున్నారని ఆయన తీరుకు నిరసనగా శుక్రవారం నుండి ఉద్యోగులు నాన్ కోపరేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. మక్కువ పిఏసిఎస్ లోని ఉద్యోగులకు ఇచ్చిన అడ్వాన్సులకు నోటీసులు ఇస్తున్నారని మండిపడ్డారు. హెచ్ఆర్ పాలసీ పై చర్చించుటకు కమిటీ ప్రతిపాదనలు సహకార శాఖ కమిషనర్ ద్వారా ఆమోదం కోసం వచ్చి ఉన్నాయని సూచనప్రాయంగా తెలిసినది కావున సానుకూల నిర్ణయం వచ్చేలా సహకార సంఘ ఉద్యోగుల హెచ్ఆర్ పాలసీ అమలు కోసం వెంటనే కమిటీ ఏర్పాటు చేసి చర్చలు ప్రారంభించవలసినదిగా కోరారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఈవి నాయుడు మాట్లాడుతూ పిఏసిఎస్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధనకు సిపిఐ సంపూర్ణ మద్దతు ఇస్తుందని వారి కోసం అవసరమైతే నిరవధిక దీక్షకు దిగుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు జి.పాండు రంగారావు, సిరిపురపు నారాయణరావు, హరీష్, పి. నాగభూషణరావు, గొర్లి చంటి, అధిక సంఖ్యలో జిల్లాలోని పిఏసిఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఉప కేంద్రాన్ని సందర్శించిన డిప్యూటీ డిఎంహెచ్ఓ

విశాలాంధ్ర -పార్వతీపురం రూరల్: ప్రభుత్వ వైద్యం పరంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకూడదని, క్షేత్రస్థాయిలో నిత్యం వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని జిల్లా ఉపవైద్యాధికారిని కెవిఎస్ పద్మావతి సూచించారు. మండలంలోని బంధలుప్పి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల అడ్డాపు శీల ఉపకేంద్రాన్ని(సబ్ సెంటర్) ను శుక్రవారం ఆమె సందర్శించారు. సబ్ సెంటర్ లో గల పరికరాలు పనితీరును రోజువారి వస్తున్నారు రోగుల వివరాల్లో అధికారులను పరిశీలించారు. గర్భిణీల ఆరోగ్య పరిస్థితిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎనీమియా నిర్మూలనకు కృషి చేయాలని ఆదేశాలు ఇచ్చారు. జనని మిత్ర అప్లికేషన్ల దరఖాస్తులను ఏ విధంగా పరిశీలించాలి, అబ ఐడి పై పరిశీలించారు.

రెవెన్యూ డే వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి

విశాలాంధ్ర -గుమ్మలక్ష్మీపురం: పార్వతీపురం మన్యం జిల్లా, గుమ్మ లక్ష్మీపురం మండల కేంద్రంలో ఎమ్మార్వో కార్యాలయంలో శుక్రవారం ఎమ్మార్వో అప్పారావు ఆధ్వర్యంలో ఘనంగా రెవెన్యూ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి హాజరయ్యారు. ఈ కార్యాలయం ద్వారా మండల ప్రజలకు విశిష్ట సేవలు అందిస్తున్న రెవెన్యూ సిబ్బందికి ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. సీనియర్ రెవెన్యూ ఉద్యోగులను సన్మానించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాడి సుదర్శనరావు, ఏఎంసీ చైర్పర్సన్ కద్రక కళావతి, గుమ్మలక్ష్మీపురం సర్పంచ్ బొత్తాడ గౌరీ శంకర్రావు, గిరిజన నాయకులు నిమ్మక సింహాచలం, చెముడుగూడ ఎంపీటీసీ మండంగి రమణ, రెల్ల సర్పంచ్ మండంగి శంకర్ రావు, రెవెన్యూ, %వీుణు%, పంచాయితీ, సచివాలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

నేటి అంతర్జాతీయ యోగ దినోత్సవంకు సర్వం సిద్ధం

కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

విశాలాంధ్ర-పార్వతీపురం: నేటి అంతర్జాతీయ యోగ దినోత్సవంకు సర్వం సిద్ధమని, ప్రజలందరిని భాగస్వాములను చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పిలుపు నిచ్చారు. యోగాంధ్ర కార్యక్రమం ముందస్తు ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విశాఖ జిల్లాలో 5 లక్షల మందితో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నారని, అదేవిధంగా జిల్లాలో 5.40 లక్షల మందితో యోగా చేసేందుకు సన్నాహాలు పూర్తిచేసినట్లు చెప్పారు. విశాఖలో జరగనున్న యోగా స్ఫూర్తితో జిల్లాలో కూడా అదే సమయంలో జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి మండల, గ్రామ / వార్డు సచివాలయ పరిధిలో రిజిస్టర్ కాబడిన మేరకు ప్రజల్ని యోగాలో భాగస్వామ్యం చేయాలని తేల్చిచెప్పారు. నిర్దేశించిన 3,150 ప్రదేశాల్లో నేల చదునుచేసి, జంగిల్ క్లియరెన్స్ చేయించి, మ్యాట్స్ తప్పనిసరిగా వేయించాలని సూచించారు. ఏ ఒక్కరూ నేలపై యోగా చేయరాదని, పాల్గొన్న వారందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికేట్, బాగా యోగ చేసిన వారికి ఎక్స్ లెన్స్ సర్టిఫికేట్లను, కార్యక్రమం ముగిసిన పిదప పంపిణీ చేయాలన్నారు. వేదిక వద్ద ఉదయం 6.00 గం.లకు సంసిద్ధంగా ఉండాలని, ఆ దిశగా మండల ప్రత్యేక అధికారులు బాధ్యత తీసుకోవాలని పేర్కొన్నారు. వేదికపై ఫ్లెక్సీ బ్యానర్లు ఉంచాలని, యోగా చేసే సమయంలో అందరూ కనిపించేలా హైక్వాలిటీతో కూడిన ఫోటోలు, వీడియోలతో పాటు అవకాశం మేరకు డ్రోన్లతో విజువల్స్ తీయించాలని ఆదేశించారు. పాల్గొన్న వారందరికీ అల్పాహారం, తాగునీటి సదుపాయాలు కల్పించాలని సూచించారు. కార్యక్రమాన్ని మొక్కుబడిగా కాకుండా, అధికారులందరూ సమన్వయంతో పనిచేసి సామాన్యుల చెంతకు యోగా దరిచేరేలా చేయాలని కలెక్టర్ హితవు పలికారు. ఈసమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కర రావు, ప్రోగ్రాం అధికారి డా. టి.జగన్మోహనరావు,డ్వామా పథక సంచాలకులు కె.రామచంద్రరావు, మునిసిపల్ కమిషనర్ సీహెచ్. వెంకటేశ్వర్లు, ఐటీడిఎ ఏపీడీ ఎ.మురళీధర్, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఆర్.కృష్ణవేణి,జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారి ఇ.అప్పన్న, సమగ్ర శిక్ష ఏపీసీ ఆర్.తేజేశ్వరరావు, జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.రాజ్ కుమార్, కలెక్టరేట్ ఏఓ సీహెచ్.రాధా కృష్ణమూర్తి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

14

క్యాన్సర్‌కి కారణమవుతున్న పురుగుల మందుల కంపెనీని మూసివేయాలి

సిపిఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్!

విశాలాంధ్ర-కొమరాడ: క్యాన్సర్ వ్యాధికి కారణమైన గంగురేగువలస వద్ద ఉన్న స్టార్ ఆగ్రో కెమికల్ కంపెనీని వెంటనే మూసివేయాలని సిపిఐ, రైతు సంఘం నాయుకులు డిమాండ్ చేశారు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు లు ఆధ్వర్యంలో స్థానిక రైతులతో పురుగుల మందుల కంపెనీ ముందు ధర్నా చే. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కొమరాడ మండలం గంగ రేగువలస పంచాయతీలో వైద్య సిబ్బంది వెంటనే క్యాన్సర్ వ్యాధి కి కారణాలు తెలుసుకొని వెంటనే ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రధానముగా డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రైవేట్ పరుగులు మందుల కంపెనీ పక్కన ఉన్న చెరువును పరిశీలించారు. జంఝావతి ప్రాజెక్ట్ కు వర్కుషాప్ షెడ్డు లో అక్రమంగా పురుగులు మందుల కంపెనీ కి సంబంధించి మెటీరియల్ నిల్వ చేయడాన్ని పార్టీ నాయకత్వానికి రైతులతో కలిసి పరిశీలించారు పంచాయతీలో అత్యధికంగా 12 మంది వరకు క్యాన్సర్ బారిన పడి మృతిచెందిన చాలా బాధాకరమన్నారు. మరో పదిమందికి పైగా క్యాన్సర్ వ్యాధితో రోగులు ఉండడం పరిస్థితి చాలా విస్మరించిందన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు సేకరించినప్పుడు వారి కుటుంబ పరిస్థితి చూసి చాలా బాధేసింది అన్నారు. ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ అధికారుల లెక్కలు మాత్రం కేవలం మూడే క్యాన్సర్ రోగులు ఉన్నారని చెప్పడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. మరిచర్ల మహాలక్ష్మి, గుడ్ల హేమలత, జి. ఉమామహేశ్వరరావు, బి అనిల్ తదితరులు క్యాన్సర్ వ్యాధితో బాధపడడ వారి కుటుంబాల్లో వారిని ఆర్థికంగా చిదిమేస్తుం దన్నారు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పేషెంట్లు లేరని చెబుతూ కాలియా పని చేసి ఉన్న రోగులు పట్ల నిర్లక్ష్యం వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు. పంచాయతీలో ఇంత మందికి క్యాన్సర్ వ్యాప్తికి గల కారణాలను ప్రభుత్వం ఇప్పటికి కనీసం గుర్తించకపోవడం చాలా దారుణం అన్నారు. గ్రామాల్లో పర్యటించినప్పుడు స్థానికంగా ఉన్న ఒక ప్రైవేటు పురుగులు మందు కంపెనీ తయారు చేస్తున్న పురుగులు మందులు తయారుచేస్తున్నారని ఆ తయారు సమయంలో వెలువడే వ్యర్ధాలు పక్కనే ఉన్న చెరువులో కలుపుతున్నారని ఆరోపణలు ఉన్నాయని అన్నారు పురుగులు మందు తయారు చేసే కంపెనీలో తయారుచేసిన ఆ మందులను పరిసర ప్రాంత రైతులు వాడడం వల్ల కూడా క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని బయట కుటుంబాలు నుంచి అనుమానాలు ఉన్నాయని అన్నారు ఏది ఏమైనా ప్రభుత్వం ఈ క్యాన్సర్ వ్యాధిపై ప్రత్యేక దృష్టి పెట్టి గ్రామాల్లో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న రోగులకు సరైన చికిత్స అందించాలని డిమాండ్ చేశారు. క్యాన్సర్ వ్యాధికి గల కారణాలను ప్రభుత్వం తెలుసుకొని ఆ వ్యాధి నిర్మూలను చేసి ఈ పంచాయతీని క్యాన్సర్ భారీ నుండి కాపాడాలని కోరారు. అనంతరం స్థానిక ఎంపీటీసీ సభ్యులు గంట వెంకట్ నాయుడు మాట్లాడుతూ,,, గ్రామాల్లో క్యాన్సర్ వ్యాధికి పురుగులు మందు కంపెనీ కారణమని ఆవేదన వ్యక్తం చేశారు తన కుటుంబంలోనే నలుగురు క్యాన్సర్ బాధితులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పురుగులు మందు ఫ్యాక్టరీ వద్ద కొలుషితలను గతం నుండి పక్కనే ఉన్న చెరువులో పడి వేయడం ఆ చెరువు నీరు ద్వారా వ్యవసాయం సాగుకు ఉపయోగించి వ్యాధులు బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు కనీసం వార్తలు వచ్చినప్పటికీ ఏ ఒక్క అధికారి పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయకుండా నామమాత్రంగా తనిఖీలు చేసి వెళ్లిపోయారు తప్ప ఇంతవరకు చర్యలు చేపట్టలదని అన్నారు. అధికారులు స్పందించి క్యాన్సర్ వ్యాధి నిర్మాణం చర్యలు చేపట్టి బాధితులకు సరైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు గంట వెంకట్ నాయుడు అల్లు శంకరరావు, మరిసర్ల సింహాచలం నాయుడు, మరిసర్ల సత్యనారాయణ, శెట్టి శ్రీరామ్, దొంకాడ హరి, కందుల దూలపాటి సాయి తదితర రైతులు ఉన్నారు.

రక్తమోడుతున్న రహదారులు

- రెండు ద్విచక్ర వాహనాలు డీ.. నలుగురికి గాయాలు
- క్షతగాత్రులను చింతపల్లి ఆసుపత్రికి తరలింపు
- పరిస్థితి విషమంగా ఉన్న క్షతగాత్రులను నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలింపు

విశాలాంధ్ర-చింతపల్లి: మన్యప్రాంతంలో రహదారి విస్తరణ పేరిట జరుగుతున్న జాతీయ రహదారి విస్తరణ పనుల పుణ్యమా అని రహదారులన్నీ రక్తమోడుతున్నాయి. చింతపల్లి నుంచి నర్సీపట్నం, చింతపల్లి నుంచి పాడేరు, చింతపల్లి నుంచి కేడీపేట వెళ్లే ప్రధాన రహదారులలో జాతీయ రహదారి (516%జు%) విస్తరణ నిర్మాణ పనులు జరుగుతున్న విషయం పాఠకులకు విధితమే. ఈ క్రమంలో హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో వాహనదారులు పరిమితికి మించి వేగాన్ని ప్రదర్శిస్తున్న విషయం పాఠకులకు తెలిసిందే. ఈ క్రమంలో చింతపల్లి నుంచి నర్సీపట్నం వెళ్లే ప్రధాన రహదారిలోని పెద్దగెడ్డ, రౌరింతాడ గ్రామాల సమీపంలోని ప్రధాన రహదారి వరుస ప్రమాదాలతో రక్తమోడుతుంది. గత నెలలో చింతపల్లి నుంచి నర్సీపట్నం వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న పెంటపాడు గ్రామానికి చెందిన ద్విచక్ర వాహనం మెకానిక్ చంద్రరావు సంఘటనా స్థలంలోనే మృతి చెందడం తోపాటు అతని భార్య కుమారుడు తీవ్రంగా గాయపడి నేటికీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం మరువకముందే అదే ప్రాంతంలో శుక్రవారం ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు బలంగా ఢీకొన్న సంఘటనలో ఎర్ర బొమ్మల గ్రామానికి చెందిన బేరా వెంకటరమణ, హేమలత దంపతులు, అదేవిధంగా మరో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న కిన్నెర్ల గ్రామానికి చెందిన ఇరువురు యువకులు కొర్ర వినోద్ కుమార్, నీలకంఠం లు తీవ్రంగా గాయపడ్డారు. సమీప గ్రామస్తులు, అటుగా వెళ్తున్న ప్రయాణీకులు, వాహన చోదకులు సంఘటనను గమనించి క్షతగాత్రులకు సపర్యలు చేయడంతో పాటు 108 అంబులెన్స్ కు సమాచారం ఇవ్వడంతో హుటాహుటీన సంఘటన స్థలానికి చేసుకున్న అంబులెన్స్ క్షతగాత్రులను చింతపల్లి ఏరియా ఆసుపత్రిని తరలించారు. ఆసుపత్రి వైద్యులు ప్రథమ చికిత్స అందించి పరిస్థితి విషమంగా ఉన్న వెంకట రమణ దంపతులను విశాఖ కింగ్ జార్జ్ ఆసుపత్రికి, అదేవిధంగా కిన్నెర్ల గ్రామానికి చెందిన యువకులు కొర్ర వినోద్ కుమార్, నీలకంఠం లను పాడేరు ఏరియా ఆసుపత్రికి తరలించారు.

యోగాంధ్ర కార్యక్రమానికి తరలివెళ్తున్న విద్యార్థులు

విశాలాంధ్ర-దుంబ్రిగుడ: అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా ఉన్న ఆయా పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు విశాఖపట్నంలో నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమానికి బస్సుల్లో తరలివెళ్తున్నారు. మండల వ్యాప్తంగా ఉన్న ప్రతి ఆశ్రమ పాఠశాలలో, కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలు, విద్యార్థులు, మండల వ్యాప్తంగా ఉన్న అన్ని శాఖల అధికారులు కార్యక్రమానికి బస్సులలో తరలివెళ్లారు.

పంచాయతీ నిధులు దుర్వినియగంపై ఫిర్యాదు

విశాలాంధ్ర-జి.మాడుగుల: జి.మాడుగుల మండలం గెమ్మెలి గ్రామ పంచాయతీ చీమలపాడు గ్రామంలో పంచాయతీ నిధు లతో జరిగిన అభివృధి నిధులు దుర్వినియోగం అయినట్టు గ్రామ పంచాయతీ ప్రజలు జి.మాడు గుల పోలీస్‌స్టేషన్ లో శుక్రవారం పిర్యాదు చేశారు. గ్రామంలో 150 సీసీ ర్యాంప్, జంగిల్ క్లియరెన్స్ పనులు చేయాల్సి ఉండగా, అసంపూర్తి పనులు చేశారని గ్రామస్తులు ఆరోపించారు. ఈ పనులు పూర్తిగా కాకుండానే సుమారు రూ .6.54.077 లక్షల నగదు విత్ డ్రా చేసినట్టు స్థానిక పోలీస్‌స్టేషన్ లో, జిలా కలెక్టర్ కు ఫిర్యాదుచేసినట్టు తెలిపారు. ఈ విషయంపై సర్పంచ్ కొండబాబు ను వివరణ కోరగా గ్రామస్తుల ఆరోపణలు అవాస్తవమని అన్నారు. గ్రామస్తుల తీర్మానం మేరకు సీసీ ర్యాంప్, జంగిల్ క్లియరెన్స్ పనులు జరిగిందనీ తెలిపారు. గ్రామస్తుల తీర్మానం మేరకు చర్చి వద్ద సీసీ ర్యాంప్ వెడల్పు పెంచడంతో చివర వరకు పొడవు తగ్గిందన్నారు. తగ్గిన ఆ సీసీ ర్యాంపు ను పూర్తి చేస్తామని వివరణ ఇచ్చారు.

ఎర్త్ అవుతున్న విద్యుత్ స్తంభం

విద్యుత్ షాక్ తో మూగజీవి మృతి

విశాలాంధ్ర -దుంబ్రిగుడ: విద్యుత్ షాక్‌తో మూగజీవి మృతి. దీనికి సంబం ధించి గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండ లంలోని పోతంగి పంచాయితీ పాములాయ్ గ్రామంలో చిన్న పార్టీ కురిసిన వర్షానికి విద్యుత్ స్తంభం ఎర్త్ అవడంతో అటువైపు వెళ్తున్న మేక విద్యుత్ స్తంభానికి దగ్గరగా వెళ్లడం వల్ల కరెంటు షాక్ తగలడం వల్ల మేక అక్కడికక్కడే మృతి చెందిందని గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న మేక యాజమాని గేమ్మెలి. మోహన్ అనే గిరిజనుడు పెంచుకున్న మేక మృతి చెందడంతో కన్నీరు మున్నీరై నష్టపోయానని అధికారులు ఆర్థిక సహాయం అందించాలని కోరారు.

17 గ్రామాల్లో అందరికి అన్ని సేవలు

ఎంపీపీ శెట్టి నీలవేణి

విశాలాంధ్ర-అనంతగిరి: మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన దర్తి ఆబ జన్ భగీదరి అభియాన్ కార్యక్రమంలో ఎంపీపీ లిశెట్టి నీలవేణిలి పాల్గొని గ్రామసభల ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. అనంతగిరి మండలంలో దర్తీ ఆబ జన్ భగీధరి అభియాన్ పథకంలో 17 గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందని,ఆయా గ్రామాలలో అర్హులైన అందరికీ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని వర్తింపజేసేలా ఈ గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. 17 గ్రామాలు ఎంపిక కావడం శుభప్రదం అని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని అన్ని సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సంతోషి,ఏపీఎం భద్రరావు, పంచాయతీ కార్యదర్శి దేవా అంగన్వాడీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి అధ్యక్ష పీఠంపై మళ్లీ పోరు?

- తాజాగా ఎన్నికైన అధ్యక్ష పదవులు రద్దు చేసిన అధిష్టానం
- ప్రయత్నాలు సాగిస్తున్న ఆసవాహులు

విశాలాంధ్ర-దుంబ్రిగుడ: మండలాల్లో తాజాగా టిడిపి పార్టీలో ఎన్నికైన మండల అధ్యక్ష పదవులను అధిష్టానం రద్దు చేసినట్లు తెలుస్తుంది. నియోజకవర్గ ఇన్చార్జి ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నిక గందరగోళం జరిగినట్లు ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిష్టానం దృష్టికి తీసుకెళ్లడంతో అధిష్టానం తాజాగా జరిగిన ఎన్నికను రద్దు చేసినట్లు ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు నుంచి సమాచారం. దీంతో తాజాగా జరిగిన అపార్టీ అధ్యక్ష పీఠం ఎన్నికలో బరిలో నిలిచిన అభ్యర్థులు మళ్లీ ఆ పీఠం దక్కించుకోవడానికి వారు ప్రయత్నాలు సాగిస్తున్నారు. వారికి అనుకూలమైన బూత్ ఇన్చార్జిలను మండల స్థాయి నాయకులను మచ్చిగా చేసుకోవడానికి ప్రయత్ని స్తున్నారు. దీంతో టిడిపి అధ్యక్ష పీఠం మళ్లీ ఎవరికి దక్కుతుందని చర్చ మండలంలో జోరుగా జరుగు తుంది. తాజాగా ఎన్నికైన అభ్యర్థికి ఇస్తారా! లేక వేరే ఒకరిని నియమి స్తారా ! అనే చర్చ కూడా స్థానిక ఆ పార్టీ నాయకుల్లో చర్చ సాగు తుంది. ఈ పదవికి సీనియర్ నాయకులతోపాటు యువ నాయ కులు సైతం పోటీలో నిలబడేం దుకు సిద్ధమవుతూ వారికి అనుకూలమైన కార్యకర్తలను, బూత్ ఇన్చార్జిలను ,నాయకులను మచ్చిక చేసుకుంటున్నట్లు తెలుస్తుంది. దీంతో ఈ అధ్యక్ష పీఠం మండలంలో వెంట వెంటనే రెండుసార్లు జరుగుతుండడంతో ఈ పీఠం ఎవరికి దక్కుతుందనే ఆత్రుత మండల వాసుల్లో నెలకొంది.

గిరిజన సహకార సంస్థలు మంచి గుర్తింపు తీసుకురావాలి

జిసిసి చైర్మన్ శ్రావణ్ కుమార్

విశాలాంధ్ర-చింతపల్లి: గిరిజన సహకార సంస్థకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఆ సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. గురువారం చింతపల్లిలో పర్యటించిన ఆయన స్థానిక డివిజనల్ మేనేజర్ కార్యాలయాన్ని, అదే క్రమంలో జిసిసి ద్వారా అందిస్తున్న వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన గిరిజన సహకార సంస్థ గిరిజనుల అభివృద్ధి కోసం స్థాపించబడిన సంస్థ అని ఈ సంస్థకు మంచి గుర్తింపు తీసుకురావాల్సిన బాధ్యత సంస్థలో ప్రతి ఉద్యోగిపై ఉందన్నారు. రాబోవు రోజులలో సంస్థను అన్ని విధాల అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానని, సంస్థలో ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా నాణ్యతా ప్రమాణాలు కలిగిన సరుకులను పంపిణీ చేయడంతో పాటు, పెట్రోల్, డీజిల్ లలో కల్తీ లేకుండా చూసుకోవాలని, వంట గ్యాస్ కు సంబంధించి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా ప్రజలకు మంచి సర్వీస్ అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ మేనేజర్ బుక్కా వెంకటేష్, మేనేజర్ సుగునాదం, పెట్రోల్, డీజిల్ సూపరిండెంట్ రామకృష్ణ, గ్యాస్ గోదాము సూపర్‌ండెంట్ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

చింతూరు ఐటిడిఏ పరిధిలో ఆధార్ మేగా క్యాంపులు ప్రారంభం

విశాలాంధ్ర-చింతూరు: చింతూరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఆధ్వర్యంలో జూన్ 24వ తేదీ మంగళవారం నుండి మూడు రోజులపాటు ప్రత్యేక ఆధార్ మేగా క్యాంపులు నిర్వహించబడనున్నాయి. ఈ క్యాంపుల ప్రధాన ఉద్దేశం పీవీటీజీ కమ్యూనిటీలలో ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు కల్పించటం, 100 శాతం నమోదుతో ఆధార్ సంతృప్తి స్థాయికి తీసుకురావడమేనని తెలిపారు. ఈ క్యాంపులో చింతూరు, యటపాక, కునవరం, వీ.ఆర్.పురం మండలాల్లోని గ్రామాలకు చెందిన ఆధార్ లేని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, కొత్త ఆధార్ నమోదు, బయోమెట్రిక్ నవీకరణ, ఆధార్ అప్డేట్ సేవలు వంటి సేవలు ఈ సేవా కేంద్రంలో అందుబాటులో ఉన్నాయి."సూచించారు. ఈ సందర్భంగా ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి తెలియజేస్తూ, ప్రతి గ్రామంలో ఉన్న సచివాలయ సిబ్బందికి సమన్వయం బాధ్యతలు అప్పగించబడినట్లు తెలిపారు. వారు గ్రామస్తులకు ఈ క్యాంపుల గురించి అవగాహన కలిపించి, ఆధార్ లేని వారు తప్పక క్యాంపుకు హాజరుకావలసిందిగా సూచించారు. ఆధార్ లేని వారు తమ వద్ద ఉన్న గుర్తింపు పత్రాలు మరియు అవసరమైన ఆధారాలు క్యాంప్‌కు తీసుకురావలసి ఉంటుంది. ఈ క్యాంప్‌కి హాజరయ్యే ప్రతి ఒక పివిటిజి వారు డొమెసైల్ ప్రూఫ్ మరియు ఫోటో తప్పనిసరిగా తీసుకురావాలి దరఖాస్తు ఫారాలు ఐటిడిఏ కార్యాలయంలో అందుబాటులో ఉంటాయి. మరియు ఇటీవల పీఎం జన్మన్, ప్రాధాన్య గిరిజన అభివృద్ధి కార్యక్రమాల కింద ఆధార్ ఉండటం అవసరమైనదిగా ప్రభుత్వం నొక్కి చెబుతోందని, అందువల్ల ఆధార్ లేకపోవడం వల్ల పలు పథకాలకు దూరంగా ఉన్న గిరిజన కుటుంబాలకు ఇది ఉపయోగకరంగా ఉంటుందని ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అపూర్వ భరత్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, సంఘ సంస్కర్తలు సహకరించాలని కోరడమైనది. ఈ మేగా క్యాంపులకు అవసరమైన సమన్వయం, పర్యవేక్షణ బాధ్యతలను ఐటిడిఏ అధికారులు, పిఎంయు సిబ్బంది నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ క్యాంపులు ప్రజలందరికీ ఉపయోగపడేలా, అవసరమైన సేవలు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు.

యార్లగడ్డలో బీజేపీ ప్రభుత్వం 11ఏళ్ల సంకల్ప సభ

విశాలాంధ్ర, వై.రామవరం: మండలంలోని యా ర్లగడ్డలో గురువారం మండల బీజేపీ అధ్యక్షులు కడబాల ఆదివిష్ణ ఆద్వర్యంలో మోదీ ప్రభుత్వం 11 ఏళ్ల వికసిత భారత్ అమృతకాల సంకల్ప సభ జరిపారు.ఆ పార్టీ నాయకులు కారం సీతారామన్న దొర (డిల్లీ బాబు) ముఖ్య అతిధి గా పాల్గొన్నా రు.ఆయన మాట్లాడుతూ మోదీ 11 ఏళ్ల సుదీర్ఘ పాలన లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టా రని 2047 నాటికి ప్రపంచం లోనే అగ్రస్థానం దిశగా పరుగులు పెడుతున్నట్లు తెలిపా రు.కార్య క్రమంలో జిల్లా కార్యదర్శి కె. కృష్ణా రెడ్డి,టీడీపీ అధ్యక్షులు పల్లాల వెంకట రమణా రెడ్డి, సర్పంచ్ వల్లాల పద్మావతి ఇతర నాయకులు పాల్గొన్నారు.

అదానీ స్మార్ట్ మీటర్లను నిలుపివేయాలి

విశాలాంధ్ర పార్వతీపురం టౌన్: స్మార్ట్ మీటర్లను బలవంతంగా ప్రజలకు అంటగట్టడం దుర్మార్గమైన చర్యఅని సిపిఎం నాయకులు జీవి రమణ బివి రమణ విమర్శించారు.ఈ స్మార్ట్ మీటర్లు ప్రజలకు ఏ రకంగా నూ మేలు చేయవని, వీటి వలన ఇప్పటికే విద్యుత్ బిల్లులు అధికంగా వస్తున్నట్లు, ఈ మీటర్లు అత్యంత నాసిరకంగా ఉన్నాయని అనేక ప్రమాదాలకు కారణం అవుతున్నట్లు సిపిఎం పార్టీ పరిశీలనలో తేలిందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వంలో కీలక మంత్రిగా ఉన్న నారా లోకేష్ గారు గతంలో స్మార్ట్ మీటర్లను బద్దలు కొట్టమని ప్రజలకు పిలుపు నిచ్చారని, ఇప్పుడు అవే స్మార్ట్ మీటర్లను బలవంతంగా బిగించే ప్రక్రియను ప్రభుత్వం ఎలా ప్రారంభిస్తుంది విమర్శించారు? ఇది ప్రజలను మోసగించడం కాదా అని ప్రశ్నించారు? కార్పొరేట్ కంపెనీలకు ప్రజల సొమ్మును దారా దత్తం చేసే కుట్ర ఇది అని, దీనివల్ల ప్రజలకు పెను భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అదాని ఒక్కో స్మార్ట్ మేటర్ ఖరీదు 28 వేల రూపాయలని ఈ డబ్బు విడతల వారీగా ప్రజలే చెల్లించే విధంగా ఇందులో నిబంధనల లో పేర్కొన్నారని తెలిపారు. అదానీ కు మేలు చేసేందుకు, ప్రజలపై భారాలు మోపేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఇంతకంటే నీచమైన చర్య ఇంకొకటి ఉండదని విమర్శించారు.ఇప్పటికైనా ప్రజల ప్రయోజనాలను గుర్తించి అథాని స్మార్ట్ మీటర్ల బిగించే ప్రక్రియను నిలుపు చేయాలని, లేనియెడల కూటమి ప్రభుత్వ పెద్దలు చేస్తున్న మోసాన్ని ప్రజలకు వివరించి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పాకల సన్యాసిరావు, బంకురు సూరిబాబు, సంచాన ఉమామహేశ్వరరావు, సిఐటియు నాయకులు సతీష్, డి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం అడ్డాపుశీల ఆకస్మికంగా తనిఖీలు చేసిన జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ పద్మావతి

విశాలాంధ్ర -బెలగాం : పార్వతీపురం మండలం బంద లుప్పి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల అడ్డాపుశీల ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంను శుక్రవారం జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ కె.వి.ఎస్ పద్మావతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేశారు. గర్భిణీల రిజిస్ట్రేషన్ సక్రమంగా చేయాలని, అబా ఐడి క్రియేట్ చేయాలని తెలిపారు. జననీ మిత్ర అప్లికేషన్ ఎలా జరుగుతున్నదీ పరిశీలించారు. తదుపరి కరోనా వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పిం చాలని ఆదేశించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు

పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యోగాంధ్ర

విశాలాంధ్ర - బెలగాం : ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్రకు సర్వం సిద్ధం చేయుటకు గత నెలరోజుల నుంచి ప్రతిదినం యోగాంధ్ర కార్యక్ర మంలో భాగంగా పార్వతీపురం జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో డిఐఈఓ వై. నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ జంజేటి రామారావు ఆధ్వ ర్యంలో అనేక ఆసనాలను ప్రదర్శిస్తూ మంచి ఆరోగ్యా నికి కావలసిన యోగ ఆసనాలను మరియు యోగ సింబల్ విద్యార్థులచే వేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు తాతబాబు, రాజు, టి. రవికు మార్, ప్రదీప్, శ్రీనివాసరావు, సత్యానంద్, సుకన్య, తవిటి నాయుడు, తేజ, లక్ష్మణరావు, రవికాంత్, శ్యామ లరా వు, రవికాంత్, సోమేశ్వరరావు, శర్మ, అధ్యాపకే తర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వాలు మారిన మా తలరాతలు మారవా?

- దుర్గంధంలో ఉండాల్సిందేనా?
- ఎవరైనా పట్టించుకునే నాధుడు ఉన్నారా?
- ఆవేదన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

విశాలాంధ్ర-దుంబ్రిగుడ: ప్రభుత్వాలు మారిన మా తల రాతలు మారవా దుర్గంధంలో ఉండాల్సిందేనా అని దుంబ్రిగుడ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రం దుంబ్రిగుడ పై వీధిలో మామిడి చెట్టు వద్ద రాకపోకలు సాగించే ప్రధాన వీధి రోడ్డులో సిసి రోడ్డు నిర్మించకపోవడం వల్ల వర్షాల కారణంగా చెత్తాచెదారాలు చేరి, మురుగునీరు నిల్వ ఉండి పలు దుర్వాసనలు వెదజల్లు తుండంతో పలు ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలో మండల అభివృద్ధి శాఖ ఉన్నప్పటికీ కూడా పట్టించుకోకపోవడం విచారకరమని గ్రామస్తులు అంటున్నారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం కావడంతో నడిచే వీధి రోడ్డులో అడుగు వెయ్యలేని పరిస్థితి నెలకొందని గ్రామస్తులు వాపోతు న్నారు. దీంతో చెత్తాచెదారం మురుగునీరు ఉండటం వల్ల రోగాలకు నిలయంగా మారిందని గ్రామస్తులు అంటున్నారు. దోమలు రోజురోజు వృద్ధి చెందడంతో మలేరియా, టైఫాయిడ్ వంటి రోగాల బారిన పడే అవకాశం ఉందని భయాందోళనకు గ్రామస్తులు గురవుతున్నారు. అన్ని గ్రామాలకు నిదర్శనంగా ఉం డాల్సిన గ్రామ పరిస్థితి ఇలా ఉంటే మారుమూల గ్రామాల పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతుందని గ్రామ స్తులు వాపోతున్నారు. ఈ విషయంపై ఏ ఒక్క నాధుడు కూడా పట్టించుకోకపోవడం విచారకరమని గ్రామ స్తులు అంటున్నారు. ఇప్పటికైనా ఉన్నత జిల్లా అధికారులు స్పందించి వీధి రోడ్డు నిర్మించి దుర్గం నుండి కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఉత్తమ సేవలే రెవెన్యూ శాఖ లక్ష్యం

విశాలాంధ్ర, బలిజిపేట : ప్రజలకు రెవిన్యూ శాఖ పరిధిలో అత్యుత్తమ సేవలు అందించడమే లక్ష్యం అని బలిజిపేట ఇంచార్జ్ తాసిల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో రెవి న్యూడే సందర్భంగా ప్రజలు విద్యార్థులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా శ్రీనివాస రావు మాట్లాడుతూ రెవెన్యూ శాఖ పరిధిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాప్యం జరగకుండా సత్వరమే న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు. భూములకు సంబంధించిన పనులను అలాగే విద్యార్థులకు ధ్రువపత్రాల మంజూరు లోనూ ఎలాంటి జాప్యం జరగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. నిత్యవసర సరుకులు పంపిణీ తదితర తదితర కార్యక్రమాల అమలుపై ప్రజ లకు ఉన్న సందేహాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పదవీ విరమణ చేసిన విఆర్ఓ అలజంగి గౌరీశ్వరరావును రెవిన్యూ డే సందర్భంగా దుస్సాలువ తో సత్కరించారు. సి ఎస్ డి టి భానుమూర్తి, మం డల వీఆర్వోలసంఘం అధ్యక్షుడు యురాంబాబు డీలర్ అసోసియేషన్ అధ్యక్షులు మురళి పాల్గొన్నారు

మెలకువలు నేర్చుకుంటే పెరటి కోళ్ల పెంపకం లాభదాయకం

పశుసంవర్ధక శాఖ సంచాలకులు చంద్రశేఖర రావు

విశాలాంధ్ర - చింతపల్లి :- మెలకువలు నేర్చు కుని పెరటి కోళ్ల పెంపకం చేపడితే లాభదా యకమైన వృత్తిగా ఉంటుందని పశు సంవర్ధక శాఖ సంచాలకులు చంద్రశేఖర రావు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లా డుతూ పశువులను సంరక్షించుకోలేనివారు కనీసం పెరటి కోళ్ల పెంపకంతోనైనా ఆర్థికంగా లాభపడవచ్చన్నారు. ఎంచుకున్న వృత్తి పట్ల ఏ విధంగానైతే మెలుకువలు నేర్చుకునే ముందుకు సాగుతామో అదేవిధంగా పెరటి కోళ్ల పెంపకం లోనూ మెలకువలు నేర్చుకోవాలని ఆయన సూచించారు. ముందస్తుగా పశువైద్యుల సలహాల మేరకు పెరటి కోళ్ల పెంపకానికి సంబంధించి తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించవలసిన మెలకువలపై సలహాలు, సూచనలు తీసుకున్నట్లయితే పెరటి కోళ్ల పెంపకం లాభదాయకంగా ఉంటుందని ఆయన సూచించారు.

ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల పేరుతో దోపిడి

ప్రైవేట్ విద్యాసంస్థల్లో అక్రమ ఫీజుల దందా ఆపాలి
ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ

విశాలాంధ్ర పాడేరు అల్లూరి ఏజెన్సీ ప్రాంతంలో ప్రైవేటు విద్యాసంస్థల్లో అమాయక ఆదివాసుల దగ్గర వేలాది రూపాయలు విద్యార్థుల ఫీజులు పేరిట అక్రమంగా వసూలు చేస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్లే స్కూల్ నుండి టెన్త్ వరకు సంవత్సరానికి సంబంధించి ఫీజు 20వేల రూపాయల నుండి మొదలుపెట్టి 35,40 వేల రూపాయల వరకు ముక్కు పిండి వసూలు చేస్తున్నారని, అది కాకుండా, విద్యార్థుల బుక్స్ పేరుతో ప్లేస్కూల్ , యూకేజీ నుండే టెన్త్ వరకు 2,500 రూపాయల నుండి దాదాపు 6,000 రూపాయలు వరకు వసూలు ప్రైవేట్ విద్యాసంస్థల యజమాన్యం పాల్పడుతుం దన్నారు. అంతేకాకుండా యూనిఫామ్, బెల్టు, టోపీ, ఐడి కార్డుల పేరుతో మళ్లీ అదనంగా వేలాది రూపాయలు వసూలు చేసి దోచుకుం టున్నారన్నారు.అది ఎలా ఉండగా విద్యార్థులకు సబ్జెక్ట్ టీచర్స్‌తో చదువులు బోధించవలసింది పోయి, క్వాలిఫికేషన్ లేని ఉపాధ్యాయులతో చదువులు చెప్పిస్తున్నారని, ఫీజులు వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ పిల్లల చదువులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, పిల్లలు పూర్తిస్థాయిలో బుక్కు పట్టి చదివే పరిస్థితి లేదని వారన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల పేరుతో దోపిడీ ఆపాలని దీనిపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి అక్రమ ఫీజుల దోపిడీ ఆపాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థుల తల్లిదండ్రులతో ఆందోళనలు చేయవలసి ఉంటుందని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కృష్ణారావు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ స్పెషల్ డిఎస్సీ, 100 శాతం రిజర్వేషన్‌పై సీఎం స్పష్టమైన ప్రకటన చేయాలి

ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్

విశాలాంధ్ర, అరకులోయ: ఏజెన్సీ ప్రత్యేక డిఎస్సి, ఆదివాసీ ప్రాంతాల్లో శతశాతం ఉపాధ్యాయ,ఉద్యోగ కల్పనకు సంబంధించి రిజర్వేషన్లపై ప్రధాన మంత్రి జోక్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈనెల 21న ప్రపంచ యోగా దినోత్సవంలో స్పష్టమైన ప్రకటన చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్ చెసింది.గిరిజన రిజర్వేషన్ పై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జోక్యం చేసుకోవాలన్నారు. ప్రత్యేక డిఎస్సి ప్రకటనలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ఆందోళన ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ సందర్భంగా అరకులోయ గిరిజన సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులతో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మరియు ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి జి బుజ్జిబాబు ఉపాధ్యక్షులు కిల్లో జగనాధం టి జోషి లతో కలిసి సమావేశంలో మాట్లాడారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసులకు 100శాతం ఉద్యోగ నియామక రిజర్వేషన్ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. అంతరవకు ఏజెన్సీలోని ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకుండా మెగా డిఎస్సి నుంచి మినహాయించి, ఆదివాసీ ప్రత్యేక డిఎస్సి నోటిఫికేషన్ జారీ చేయాలన్నారు.ఆదివాసీ గిరిజన సంఘం ఇతర గిరిజన సంఘాలు దశలవారీగా, పలుధపాలుగా చేపట్టిన ఆందోళనలు, విజ్ఞాపనలకు ఎట్టకేలకు మే నెల 13న సిఎం చంద్రబాబు స్పందించి, వందశాతం ఆదివాసులకే ఏజెన్సీలోని ఉద్యోగాలు కల్పించేలా చట్టం చేస్తామని ప్రకటించారని, అయితే,మూడు ఆప్షన్ పై అధ్యయనం చేయాలని ప్రభుత్వ అధికారులకు సూచించారని నేటికి స్పష్టమైన ప్రకటన చేయకుండా కాలయాపన చేస్తున్నారని వారు మండి పడ్డారు. మెగా డిఎస్సీ నుండి ఆదివాసీ షెడ్యూల్ ఏరియా ఉపాధ్యా పోస్టులు మినహాయింపు ఇవ్వాలని ఆదివాసీ షెడ్యూల్ ఏరియాలో ఉపాధ్యాయ పోస్టులన్ని ప్రత్యేక డిఎస్ సి ద్వారా పూర్తిగా గిరిజనులతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీని ఈనెల 21 యోగా దినోత్సవం సందర్బంగా స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. లేకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

మనిషి జీవితంలో రెవిన్యూ శాఖ కీలకం

ఏఎంసీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ

విశాలాంధ్ర, పాచిపెంట : మనిషి జీవితంలో రెవిన్యూ శాఖ కీలకమని వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ అన్నారు. పాచిపెంట తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం రెవిన్యూ డే సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు . రెవెన్యూ సేవలతోనే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని అన్నారు. రెవెన్యూ సంస్కరణలను దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ప్రవేశపెడితే వాటిని ఆన్లైన్లో ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలకు చేరువ చేసి ప్రవేశపెట్టాడని అన్నారు. రెవెన్యూ కార్యాలయాలకు వచ్చే అర్జీదారులకు రెవెన్యూ సమాధానం కీలకమని అన్నారు. మండలంలో 450 ఎకరాలు పైచిలుకు భూములు 22 ఏ లో నమోదు కాబడి నందున చిన్న సన్నకారు రైతులు తమ అవసరాలకు పిల్లల పెళ్లిళ్లకు అమ్ముకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న దృష్టిని రెవెన్యూ శాఖ గమనించి పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. రెవెన్యూ శాఖ అంటే సంపదను సృష్టించే శాఖని ఆ శాఖ ద్వారానే పుట్టినప్పటి నుండి చనిపోయే వరకు రెవిన్యూ శాఖ మనిషికి కీలక మన్న విషయము తెలియజేశారు. పుట్టినప్పుడు డెత్ సర్టిఫికెట్ నుండి చదువుకున్నప్పుడు స్టడీ సర్టిఫికేట్ వివాహమైనప్పుడు రేషన్ కార్డ్ చివరకు చనిపోయినప్పుడు డెత్ సర్టిఫికేట్ కూడా రెవెన్యూ శాఖ జారీ చేయవలసి ఉన్నందున రెవెన్యూ శాఖ మనిషి జీవితంలో కీలకమైన విషయాన్ని గుర్తు చేశారు .పాచిపెంట పెద్ద గడ్డ జలాశయం నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు అన్యాయం జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. పెద్దగడ్డ జలాశయ కాలువలలో పనులలో 10 సెంట్లు రైతు నుండి తీసుకుంటే రెండు ఎకరల వరకు జలాశయ కాలువలకు పడినట్లు చూపించడం వల్ల చాలామంది రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న దృశ్య రెవెన్యూ అధికారులు మానవత దృక్పథంతో సమస్యను పరిష్కరించాలని కోరారు. మనిషి జీవితంలో రెవిన్యూ శాఖ కీలకమైన విషయాన్ని అధికారులు గుర్తురిగి మానవత దృక్పథంతో అర్జీదారుల సమస్యలను పరిష్కార దిశగా తీసుకువెళ్లాలని కోరారు. దేశంలోనే అత్యధిక వ్యవసాయ ఆధారిత జనాభా కలిగిన దేశం మనదని గుర్తు చేశారు. ఈ నామ్ భూములు సమస్య మండలంలో అధికంగా ఉందని అది దీర్ఘకాలిక సమస్య అయినప్పటికీ మానవతా దృక్పథంతో సేవా దృక్పథముతో అధికారులు పనిచేసే సమస్యను పరిష్కరించాలని అన్నారు. రెవెన్యూ అధికారులు తాహతకు మించి ఉన్న సమస్యను తమ దృష్టికి తీసుకువస్తే గిరిజన సంక్షేమ మరియు శ్రీ శిశు సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కార దిశగా ప్రయత్నం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాంచాలి సర్పంచ్ గూడెపు యుగంధర్ తెలుగు యువత అధ్యక్షులు కనకారావు ఏఎంసీ డైరెక్టర్ పూసర్ల నరసింగరావు ఎంపీటీసీలు ఉమామహేశ్వరరావు దండి ఏడుకొండల తో పాటు తెలుగుదేశం నాయకులు ఉప సర్పంచ్ వెంకటరమణ డిటి చంద్రశేఖర్ తోపాటు పలువురు రెవెన్యూ అధికారులు రైతులు పాల్గొన్నారు

తోటపల్లి , పెద్ద అంకలం కాలువలు పరిశీలించిన రైతు సంఘం నాయకులు

విశాలాంధ్ర, బలిజిపేట :తోటపల్లి కాలువ మరియు పెద్ద అంకలం కాలువలు, రైతు సంఘం ప్రజాసంఘాల నాయకులులి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బంటు దాస్, గేదెల సత్యనారాయణ, ప్రజా సంఘాల నాయకులు గంట్యాడ బలరామ నాయుడు, సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తోటపల్లి కుడి కాలువ నుండి ఏ గోటి వలస దగ్గర నుండి గాదెల వలస, సుభద్ర, వనుకోవలస, శివరాంపురం, చెల్లింపేట, అరసాడ, వెంగపురం, మిత్తి వలస భూములకు సుమారు 1500 ఎకరాలకు సాగునీరు అందించాలని లక్ష్యముతో కాలువ పనులు ప్రారంభించారు గత కొంతకాలంగా పనులు నిలిపివేశారు ఈ కాలువ శివరాంపురం గ్రామం దగ్గర ఉన్న ఏడు చెరువుల్లో కలుపుకొని కాలువ తవ్వితే రైతులకు ఉపయోగమని అలా కాకుండా ఒక వ్యాపారి భూస్వామి భూములకు నీరు అందించడం కోసం ఏడు మెలికలులో కాలువను తిప్పడం మంచిది కాదు అన్నారు కాలు వని గుండం చెరువు కి నీరు వచ్చేటట్లు అక్కడనుండి ఎరక మాడి చెరువు,రంగడు చెరువు, చింతాడ బంధ, తులసి గూడ చెరువు కలిపేతట్లు కాలువ తవ్వాలి అలా కాకుండా ఎవరో ఒకరు భూస్వామీ కోసం కాలువ డిజైన్ చేయడం సరికాదని అన్నారు పెద్ద అంకలం కాలువ సుమారు 9000 ఎకరాలకు సాగునీరు ఇవ్వాలి జెకే నిధులు వచ్చినప్పటికీ అసంపూర్తిగా పనులు ప్రారంభించి నిధులు ఏమయ్యాయో ఎక్కడ ఖర్చు పెట్టారు తెలియని పరిస్థితి ప్రధాన కాలువలో గండ్లు పూడ్చాలి సెక్టర్లు బాగు చేయాలి కాలువలో పూడికలు తీయాలి అన్నారులి రైతులు సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు యమ్మల మన్మధరావు,నాయుడు,అప్పయ్య, గోపాలకృష్ణ, రామారావు, పాల్గొన్నారు

ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు త్వరగా విడుదల చేయాలి

విశాలాంధ్ర - బెలగాం : 2005 విద్యా సంవత్సరంనకు సంబంధించి కళాశాలలకు ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించక పోవడంతో కళాశాలలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ కళాశాలల మేనేజ్ మెంట్ అసోషియేషన్ సహాయ కార్యదర్శి బొంతు శ్రీనివాసరావు తెలిపారు. ఈమేరకు శుక్రవారం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్‌ని కలసి ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను ప్రభుత్వం త్వరగా విడుదల చేయాలని కోరుతూ వినతిపత్రం అందచేశారు.

యోగాంధ్ర కార్యక్రమంలో జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు

విశాలాంధ్ర, పార్వతీపురం: నేడు విశాఖపట్నం బీచ్ రోడ్ లో సుమారు ఐదు లక్షల మందితో జరగనున్న ప్రపంచ యోగా దినోత్సవ కార్యక్రమంలో భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , రాష్ట్ర గవర్నర్,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, విద్యార్థినీ విద్యార్థులు,యువతీ యువకులు, ప్రజలు, స్వచ్చంద సంస్థలు పాల్గొనే యోగాంధ్ర కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా నుండి మంత్రి గుమ్మడి సంధ్యారాణి, విప్ తోయక జగదీశ్వరి, పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర, పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణలు తరలి వెళ్లారు. ఇప్పటికే గతవారం రోజుల నుండి యోగాంధ్ర ఏర్పాట్ల పర్యవేక్షణలో జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక, పార్వతీపురం, పాలకొండ సబ్ కలెక్టర్లు (ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్లు) అశుతోష్ శ్రీవాత్సవ, యశ్వంత్ కుమార్ రెడ్డి, పలువురు జిల్లా అధికారులు, పలువురు మండలాధికారులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. జిల్లానుండి విద్యార్థులు, యోగాలో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చేయించుకున్న యువతీ యువకులు, ప్రజలు కూడా తరలి వెళ్లారు. పెద్ద ఎత్తున ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేశారు. గత నెల రోజులుగా చేస్తున్న యోగాంధ్ర కార్యక్రమాలు నేటితో ముగియనున్నాయి. ప్రపంచ రికార్డ్స్ సాధించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. విశాఖపట్నంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మందితో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు.

తహాశీల్దార్ కార్యాలయంలో రెవిన్యూ డే నిర్వహణ

విశాలాంధ్ర ,సీతానగరం:అహర్నిశలు ప్రజా సేవలో నిమ గ్నమయ్యే రెవిన్యూ ఉద్యోగులు సేవలు అభినందినీ యమని ప్రజాప్రతినిధులు అధికారులు శుక్రవారం నాడు స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రెవిన్యూ శాఖా అందిస్తున్న సేవ లపై, ప్రజలకు జవాబుదారీ, వేగవంతమైన, పారదర్శకమైన పాలన అందించడం ప్రతి రెవెన్యూ ఉద్యోగి బాధ్యతని ఇంచార్జి తహాశీల్దార్ అల్లువాడ ఉమామహేశ్వరరావు తెలిపా రు.ప్రతీ సంవత్సరం జూన్ 20న రెవెన్యూ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా రెవిన్యూ శాఖ అందించే సేవల పై అవగాహన, భూ వ్యవహారాలు వివిధ ప్రయోజనాల కొరకు జారీ చేయబడుచున్న ధృవీకరణ పత్రా లు, రెవిన్యూ శాఖ ద్వారా వసూలూ చేయబడుచున్న నీటిప న్ను, ఉపయోగం గూర్చి, రెవిన్యూ రికార్డులు, అడంగలు, 1బి, ప్రభుత్వ భూములు, దేవాదాయ శాఖ భూములు, వక్ఫ్ భూముల గూర్చి అవగాహన కల్పించారు. పదవీ విరమణ చేసిన రెవెన్యూ ఉద్యోగులను రెవిన్యూ డే సం దర్భంగా సన్మానం చేశారు.రెవెన్యూ శాఖ అందిస్తున్న సేవల ను ప్రజలకు మరింత చేరువ చెయ్యడానికి రెవెన్యూడే ను ప్రతి ప్రతి మండలంలో పండుగ వాతావరణంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ప్రజలకు, రైతులకు, విద్యార్థులకు రెవెన్యూ సేవలపై చక్కటి అవగాహన కల్పించడానికికార్య క్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. రెవెన్యూ ఉద్యోగిగా ప్రజలకు సేవ చేసే అరుదైన అవకాశం లభించడం, భవిష్యత్లో ఇంకా జవాబుదారీ, వేగవంతమైన మరియు పారదర్శకమైన పాలన అందించేందుకు నావంతు కృషి చేస్తానని, విధి నిర్వహణలో నిబద్ధతతో ఉంటామని ఈసందర్భంగా రెవిన్యూ ఉద్యోగాలు తెలిపారు. ఈకార్యక్రమంలోఎంపీడీవో ఎం ఎల్ ఎన్ ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీఓ కుమార్ వర్మ, ఏఎస్ఓ తౌడు, సర్వే డిప్యూటీ తహాశీల్దార్ రమేష్, మండల సర్వేయర్ చంద్రశేఖర్,ఆర్ఐ శ్రీనివాస రావు,21సచివాలయాల గ్రామ రెవెన్యూ అధికారులు, మండల టిడిపినేత సాల హరిగోపాలరావు,సర్పంచ్ తేరేజ మ్మ, ఉప సర్పంచ్ అరవింద్ కుమార్, మాజీ సర్పంచ్ బుడితి శ్రీనివాసరావు, ఇజ్జాడ రాంబాబు తదితర నాయకులు, రెవె న్యూ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మండలంలో రిటైర్ అయిన పలువురు వీఆర్వోలను రెవిన్యూ డే సందర్భంగా ఘనంగా సత్కరించారు.

నేటి యోగా ఆంధ్రాలో అందరూ భాగస్వామ్యం కావాలి:
నేడు ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా అందరూ భాగస్వామ్యులు కావాలని ఎంపిడిఓ ప్రసాద్, తహసిల్దార్ ఉమామహేశ్వరరావులు పిలుపునిచ్చారు. గత నెల రోజులుగా చేస్తున్న కార్యక్రమం నేడు మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో చేపట్టడం జరుగుతుందని, విజయవంతం చేయాలని తెలిపారు.

రెవెన్యూ సేవలను సద్వినియోగపరచుకోండి

విశాలాంధ్ర-సీతంపేట: మండ లంలో రెవెన్యూ డే కార్యక్రమం ఇన్చార్ తాసిల్దార్ మల్లేశ్వర రావు ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడు తూ రెవెన్యూ సేవలను ప్రజలు సద్వినియోపరచుకోవాలని తెలిపారు. ప్రజలుకు రెవెన్యూ కు సంబంధించినటువంటి పనులు పూర్తి చేసి ప్రజలకు రైతులకు సహాయ పడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ డి టి శ్రీవిద్య, ఆర్ ఐ విజయ గణేష్ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ యోగా దినోత్సవం విజయవంతం చేయాలి

జిల్లా పంచాయతీ అధికారి కొండలరావు ఆదేశం

విశాలాంధ్ర-జియ్యమ్మవలస: జాతీయ యోగా దినోత్సవం శనివారం విజయవంతం చేయాలని జిల్లా పంచాయతీ అధికారి మరియు మండల ప్రత్యేక అధికారి కొండలరావు అన్నారు శుక్రవారం ఆయన మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో సిబ్బందితో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం ఉదయం 6 గంటల నుండి ప్రతి సచివాలయ పరిధిలో తొమ్మిది ప్రదేశాలలో యోగ నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఆయా పరిధిలో ఉన్న ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనేలా చూడాలని ఆయన ఆదేశించారు తర్వాత ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర. తప్పనిసరిగా చేయాలని దీని విధివిధానాలు ఆయన పంచాయితీ కార్యదర్శులకు మండల పరిషత్ సిబ్బందికి వివరించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కర్రి ధర్మారావు సూపరిండెంట్ కే రామారావు పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అడ్డతీగల వ్యవసాయ అధికారిగా సి.హెచ్ శివ శ్రీనివాస్

విశాలాంధ్ర-అడ్డతీగల: సాధారణ బదిలీలు పై అడ్డతీగల మండలానికి వ్యవసాయ అధికారిగా చి. హెచ్. శివ శ్రీనివాస్ ఈరోజు బాధ్యతలు స్వీకరించడం జరిగింది.మండల వ్యవసాయ అధికారి సి హెచ్. శివ శ్రీనివాస్ మాట్లాడుతూ తను అనపర్తి మండలం లో సహాయ వ్యవసాయ సంచాలకు వారి కార్యాలయం లో పనిచేశానని తెలిపారు, ఇక్కడ పని చేసిన ఎం.యం సువర్ణ కుమారి కృష్ణ జిల్లా బదిలీ పై వెళ్ళారు అని తెలియ జేశారు. అడ్డతీగల మండలంలో అన్ని రైతు సేవ కేంద్రాలకు విత్తనాలు రావడం జరుగుతుంది అని, మొలకశాతం సరిచూసాక రైతులకు సకాలంలో విత్తనాలు పంపిణీ చేస్తామని చెప్పారు .ఇప్పుడు వరకు మండలంలో ఉన్న రైతు సేవ కేంద్రాలుకు 550 క్వింటాల్ విత్తనాలు వచ్చాయి అని తెలియజేశారు.

మంచినీటి సమస్యను మంత్రి నారాయణ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర

విశాలాంధ్ర-పార్వతీపురం: పార్వతీపురంలో మంచినీటి సమస్య ను రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి పొంగులేటి నారాయణ దృష్టికి ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర తీసుకెళ్లారు. యోగాంధ్ర కార్యక్ర మంలో భాగంగా విశాఖపట్నం విచ్చేసిన మంత్రిని శుక్రవారం నాడు ఎమ్మెల్యే విజయ్ చంద్ర కలిసిపార్వతీపురంలో తాగునీటి సమస్యను వివరించి సమస్యను పరిష్క రించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పట్టణంలో కాలువలు రోడ్ల నిర్మాణం సహా పట్టణాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఎమ్మెల్యే ప్రతిపాదనలను సావధానంగా విన్న మంత్రి త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఎమ్మెల్యేతో పాటు టిడిపి నాయకులు, రాష్ట్ర కొప్పులవెలమ డైరెక్టర్ గొట్టాపు వెంకటనాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేటి యోగాంధ్ర కార్యక్రమంలో అంతా పాల్గొని విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-సీతానగరం: నేడు ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా స్థానిక జిలా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరగనున్న యోగాంధ్ర కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీడీఓ ఎంఎల్ఎన్ ప్రసాద్, ఇంచార్జి తహశీల్దార్ అల్లువాడ ఉమామహేశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీఓ కుమార్ వర్మ, ఎంఈఓ సూరిదేముడు, వైద్యులు ఉషారాణి తదితరులు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తో పాటు 35 గ్రామపంచాయతీలో కూడా కార్యక్రమాలను సకాలంలో చేయడంతో పాటు అప్లోడ్ చేయాలన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయాలన్నారు. అన్ని శాఖల ఉద్యోగులు విద్యార్థినీ, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు,మహిళలు, ప్రజలు, యువతీ యువకులు, అన్ని వర్గాల వారు పాల్గొని యోగాంధ్రను విజయవంతం చేయాలని తెలిపారు.

నాణ్యమైన మెనూ అందించండి

ఏపీవో చిన్నబాబు

విశాలాంధ్ర-సీతంపేట: ఐటిడిఏ పరిధిలో గల గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఏపీవో చినబాబు శు క్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అనంతరం వంటశాలను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన మెనూ అందించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన అందించాలని ఉపాధ్యాయులకు ఏపీవో పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు టి.చంద్రరావు, గాశయ్య, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా రెవిన్యూ డే....

విశాలాంధ్ర-పాలకొండ: పాల కొండ తాసిల్దార్ కార్యాలయం వద్ద రెవెన్యూ డే కార్యక్రమం వేడుకగా శుక్రవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎన్జీవో సంఘాల గౌరవ అధ్యక్షుడు లిల్లీ పుష్పనాదం మాట్లాడుతూ సుదీర్ఘ చరిత్ర కలిగిన వ్యవస్థ రెవిన్యూ వ్యవస్థని ప్రజలకు అత్యంత చేరువుగా పనిచేసే రెవెన్యూ వ్యవస్థ ప్రభుత్వములో కీలకంగా వ్యవహరిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ అధికారిఎం సావిత్రి ప్రసాదరావు పల్లా సన్యాసిరావు విఆర్ఓ భాస్కరరావు ఎన్జీవో సంఘ నాయకులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల యోగ డే ప్రదర్శన

విశాలాంధ్ర -పార్వతీపురం రూరల్: అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులు వినూత్న రీతిలో ప్రదర్శన ఇచ్చారు. ఈనెల 21వ తేదీన విశాఖ లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్స వం వేడుకలు జరుగుతున్న వేల మండలంలోని పెద్ద బండపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు యోగ యొక్క గొప్పతనాన్ని ప్రదర్శిస్తూ దృశ్యరూపం యోగ నిర్వహించారు. శుక్రవారం పాఠశాల హెచ్ఎం గౌరీ, వ్యాయామ ఉపాధ్యాయులు సింహాచలం ,అమరాపు సూర్యనారాయణ ఆధ్వర్యంలో విద్యార్థులు ఈ వేడుకలు నిర్వహించారు. పాఠశాల మైదానంలో విద్యార్థులంతా తెలుపు వస్త్రాలు ధరించి యోగా యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ ఆసనాలు వేశారు. వీటిని చూసేందుకు పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు, పాఠశాల స్కూల్ కమిటీ చైర్మన్ హాజరయ్యారు.

రెవిన్యూ ప్రతిష్ఠను పెంపొందించాలి

జిల్లా రెవెన్యూ డే వేడుకలో కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లా ప్రజలకు అందిస్తున్న రెవిన్యూ సేవలతో రెవెన్యూ శాఖ ప్రతిష్ఠ మరింత పెంపొందాలని, ఆదిశగా రెవిన్యూ శాఖాధికారులు, ఉద్యోగులు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పిలుపునిచ్చారు. గ్రామ రెవిన్యూ అధికారి నుంచి తహాశీల్దార్ వరకు నిబద్ధతతో పనిచేసి ప్రజలకు, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో రెవిన్యూ దినోత్సవ వేడుకలు రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో జరగగా జిల్లాకలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. ప్రభుత్వ శాఖల్లో అన్ని శాఖల కంటే రెవిన్యూ శాఖ చాలా కీలకమైందని, ఒక్కోసారి 24/7 విధులు నిర్వర్తించవలసి ఉంటుందన్నారు. ఎన్నికలు, ప్రకృతి వైపరీత్యాలు, భూసేకరణ, వివిధ రకాల పత్రాలు జారీ, ప్రభుత్వ పథకాల అమలు వంటి ప్రజలకు అందించాల్సిన అన్ని సేవలు రెవిన్యూ శాఖతో ముడిపడి ఉన్నాయని అన్నారు. ప్రకృతి వైపరీత్యాల (భారీవర్షాలు, వరదలు, భూకంపాలు) సమయంలో తమ ప్రాణాలను పణంగా పెట్టి విధులను నిర్వర్తించవలసి ఉంటుందని, తమ క్షేమాన్ని ఆశించకుండా ప్రజల కొరకు నిశ్వార్ధంగా నిబద్ధతతో పనిచేసే శాఖ రెవిన్యూ మాత్రమేనని కొనియాడారు. రెవిన్యూ అధికారులు, ఉద్యోగులు పనిచేయడంలో ప్రణాళిక ఉండాలని, బాధ్యతగా చేస్తే మరింత మెరుగైన సేవలు అందించవచ్చని కలెక్టర్ హితవు పలికారు. రాబోయే రోజుల్లో ప్రతీ పని డిజిటలైజేషన్ అవుతుందని, కావున ప్రతీ ఉద్యోగి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని సూచించారు. ఆన్ లైన్ ద్వారా సేవలు అందించడం వలన పారదర్శకత ఉంటుందని, అదే విధంగా ప్రపంచంలో ఎక్కడి నుంచైనా తన వివరాలను తెలుసు కునే సౌలభ్యం ఉంటుం దని గుర్తు చేశారు. ముఖ్యంగా రెవిన్యూ శాఖలో పనిచేసే అధికారులకు తప్పనిసరిగా రెవిన్యూ చట్టాలపై అవగాహన ఉండాలని, హార్డ్ వర్క్ కాకుండా స్మార్ట్ వర్క్ చేయాలని, అప్పుడే ప్రజలకు మంచి సేవలు అందించేందుకు వీలుంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం సేవలు అందించిన జిల్లా రెవెన్యూ ఉద్యోగులను, విశ్రాంత రెవిన్యూ ఉద్యోగులకు దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలత మాట్లాడుతూ కుటుంబ శ్రేయస్సును వదలి, విధి నిర్వహణలో పూర్తిగా నిమగ్నమైన ఉద్యోగులు రెవిన్యూ ఉద్యోగులని కొనియాడారు. అన్ని సేవలు అందిస్తున్న రెవిన్యూ శాఖను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, ప్రజలతో మమేకం కావాలని పిలుపునిచ్చారు. ప్రజలకు అందించే సేవలు ద్వారా వారి మన్ననలను పొందాలని కోరారు. ఉత్తమ సేవలు అందించడం ద్వారా రెవిన్యూ ప్రతిష్ట మరింత పెరుగుతుందని, ఆ దిశగా అధికారులు, సిబ్బంది కృషిచేయాలన్నారు.రాష్ట్ర రెవిన్యూ శాఖ ఉపాధ్యకులు శ్రీరామమూర్తి, జిల్లా గ్రామ రెవిన్యూ సంఘం అధ్యక్షులు సింహాచలం నాయుడు, కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి సీహెచ్,రాధా కృష్ణమూర్తి తదితరులు రెవిన్యూ శాఖ అందిస్తున్న సేవలను గుర్తుచేసుకున్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో భవిష్యత్తులో వేగవంతంగా మరిన్ని సేవలు అందించేలా కృషిచేస్తామని హామీ ఇచ్చారు.ఈసమావేశంలో ఉప కలెక్టర్లు, తహాశీల్దారులు, ఉపతహాశీల్దారులు, రెవిన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణే మన ముందున్న ధ్యేయం

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : బాలల హక్కుల పరిరక్షణే ధ్యేయంగా ప్రతి ఒక్క రూ పనిచేయాలని జిల్లా బాలల హక్కుల రక్షణ విభాగం జిల్లా రక్షణ అధికారి ఎంఏ నాయుడు పిలుపునిచ్చారు. శు క్రవారం ఆయన చినమేరంగి గ్రామ సచివాలయంలో దీనిపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయితీలో దీనిపై ఒక నిర్దిష్టమైన కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. కాగా దీనిపై అందరూ కలిసి పిల్లల బాల్య వివాహాలు లైంగిక వేదింపులు బాలల హక్కుల పరిరక్షణ బాలల న్యాయ చట్టం చైల్డ్ లేబర్ చట్టం ఫోక్సు చట్టం తదితర చట్టాలపై అయన పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలోసచివాలయ మహిళా పోలీస్ ముంజేటి వాణి ఇంజనీరింగ్ అసిస్టెంట్ లావణ్య, ఫిషరీస్ అసిస్టెంట్ సురేష్ అంగన్వాడి కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు ప్రపంచ యోగాదినోత్సవం నిర్వహణకు ఏర్పాట్లు

విశాలాంధ్ర -పార్వతీపురం: పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఎస్వీ డిగ్రీ కళాశాలలో శనివారంనాడు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కళాశాల మైదానంలో బారీ యోగా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల చలపతిరావు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలు, ఉన్నత విద్యాశాఖ అధికారులు ఆదేశాల మేరకు కళాశాలలో గత నెల రోజులుగా చేస్తున్నట్లు తెలియజేస్తూ, నేడు పెద్ద ఎత్తున యోగా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కళాశాల ఎన్ సి సి క్యాడెట్లు, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్,విద్యార్థినీ, విద్యార్థులు అధ్యాపకులు , అధ్యాపకేతర సిబ్బంది సిబ్బంది, ఉత్సాహం కలిగిన తల్లిదండ్రులు పాల్గొంటారని తెలిపారు. ఇదిలా ఉండగా కళాశాలలో మొదటి సంవత్సరం బీఎస్సీ, బీకాం, బిఏ ప్రథమ సంవత్సరం అడ్మిషన్లకు సంప్రదించాలని తెలిపారు. మరిన్ని వివరాలకు కళాశాల కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. క్రమశిక్షణకు, ఉత్తమవిద్యకు, ఆహ్లాదకరమైన వాతావరణానికి, ఫలితాలకు, మౌలిక సదుపాయాలకు, భవనాలును, విశాలమైన మైదానాన్ని కలిగిన కళాశాల ప్రభుత్వ శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాలని తెలిపారు. పోటీ ప్రపంచానికి తగ్గరీతిలో విద్యను అందిస్తున్న కళాశాలగా వివరించారు.

చిరుమాను చెట్టు నుంచి జారి పడిన వ్యక్తి మృతి

విశాలాంధ్ర-కొయ్యూరు: అల్లూరి సీతారామరాజు జిల్లా, మంప పోలీస్ స్టేషన్ పరిధిలోని బూద రాళ్ల పంచాయతీ, బాలరేవుల గ్రామానికి చెందిన మెట్టడం రాజుబాబు (వయసు 31), తేనె కోసం చిరుమాను చెట్టెక్కిన సమయంలో ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడటంతో తీవ్రంగా గాయపడి మృతి చెందినట్లు కొయ్యూరు సీఐ పి వెంకటరమణ తెలిపారు. మొట్టడం రాజుబాబు తన స్వగ్రామానికి సమీపంలో ఉన్న జువ్వరేవుల కొండ ప్రాంతానికి తె 11-06-2025 దిన బుధవారం రాత్రి 8:00 గంటల సమయంలో తేనె పట్టు ఉన్నట్టు తెలుసుకొని వెళ్లారు. చెట్టెక్కిన సమయంలో అనుకోకుండా ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడటంతో తల వెనుక భాగానికి బలమైన గాయం, నడుము భాగంలో గాయాలు అయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే రాజుబాబును సహాయకులైన గ్రామస్తులు మెట్టడం పండు దొర, పోయివా నాగేశ్వరరావు, రామారావు, పలాస వెంకట్రావు లు ఆయనను ఇంటికి తీసుకొని వచ్చారు. ఈ సందర్భం తెలిసిన వెంటనే అతని అన్న మెట్టడం కృష్ణ అంబులెన్స్ సాయంతో రాజేంద్రపాలెం పీహెచ్‌సీకు తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి, ఆ తర్వాత విశాఖపట్నంలోని కేజీహెచ్ కు తరలించారు. అయితే కేజీహెచ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో, నిన్న అనగా 19-06-2025 వ తేదీ మధ్యాహ్నం 3:00 గంటల సమయంలో రాజుబాబు మృతి చెందినట్లు, ఈ ఘటనపై రాజుబాబు కుటుంబ సభ్యులు ఎటువంటి అనుమానం లేదని స్పష్టంగా పేర్కొన్నారు. పూర్తిగా ప్రమాదవశాత్తు జరిగిన సంఘటనగా భావిస్తున్నామని తెలుపుతూ మృతుని అన్న మంప పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేయగా సదరు ఫిర్యాదు పైన మంప పీఎస్ నందు కొయ్యూరు సీఐ మరియు మంప ఎన్ ఆదేశాలమేరకు ఎఎస్ఐ జీవీఎస్ సుబ్రహ్మణ్యం కేసు రిజిస్టర్ చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్ఆర్ రిసార్ట్ యాజమాన్యం పై చర్య తీసుకోవాలి

గంజాయి కేసులో అక్రమంగా అరెస్టయిన బాలుడిని విడుదల చేయించాలి

విశాలాంధ్ర-అరకులోయ: అరకులోయ మండలం పద్మాపురం పంచాయతీ శీర్ల మామిడి వలస గ్రామం లో అన్యాయంగా అరెస్ట్ అయిన బాలుడు కి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కుటుంబాన్ని కలిసి మాట్లాడరు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు వి విజయ మాట్లాడుతూ శీర్ల మామిడవలస గ్రామంలో ఆర్ఆర్ఆర్ రిసార్ట్స్ నడుపుతున్న యాజమాన్యం బాలుడు అరెస్టు కు ప్రత్యక్ష కారణమైనందుకు యాజమానీ పై తగు చర్యలు తీసుకోవాలన్నారు. తక్షణమే బాలుడిని తల్లిదండ్రులు చెంత చేర్చ బాధ్యత పూర్తిగా యాజమానీ తీసుకోవాలని ఐద్వా డిమాండ్ చేస్తుందన్నారు. గిరిజన ప్రాంతంలో అక్రమంగా బినామీ పేరుతో నడుస్తున్న అనేక రిసార్ట్స్ లాడ్జిలు అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఇలాంటి అనేక సంఘటనలు లోపాయకరంగా జరుగుతున్నాయన్నారు.బినామీల పేరుతో క్రింద నుంచి వచ్చి అనేకమంది అక్రమంగా రిసార్ట్స్ నడుపుతున్నారని,ఆ రిసార్ట్స్ లోని చిన్నపిల్లల పనిలోకి పెట్టి చట్ట వ్యతిరేకమైన పనులు చేయిస్తున్నారన్నారు. బాల కార్మికుల నిర్మూలన చట్టం ఉన్నప్పటికీ ఈ అర్ అర్ రిసార్ట్స్ చిన్నపిల్లలతో అనేక పనులు చేయించారన్నదే గ్రామ పెద్దలు చెప్పినట్లు ఆమె తెలిపారు.యాజమానీ కపట మాటలు నమ్మి బాలుడు విజయవాడ వరకు వెళ్లి అక్రమంగా అక్రమ కేసులో బాలుడు అరెస్ట్ అయ్యి తల్లిదండ్రులకు దూరమై నట్లు ఆమె తెలిపారు.దింతో బాలుడు తల్లిదండ్రులు ఎంతో ఆవేదన చెందుతున్నారు.గిరిజన ప్రాంతంలో 1/70 చట్టానికి వ్యతిరేకంగా అక్రమ నిర్మాణాలు, బినామీ పేర్లతో రిసార్ట్స్ నిర్మించి అమాయక గిరిజనులను పని పేరుతో నమ్మించి మోసం చేస్తున్నా ఇలాంటి యాజమాన్యాలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని అలాగే ఆ కుటుంబానికి కలెక్టర్ ప్రత్యేక పర్యవేక్షణతో న్యాయం చేయాలని ఐద్వా డిమాండ్ఈ సందర్భంగా చేసింది. చట్ట పరంగా ఏ రకమైన సహాయం అయినా ప్రభుత్వం ఆ కుటుంబానికి అందించాలన్నారు. ఆ గ్రామానికి ఆనుకొని ఉన్న ఆర్ ఆర్ రిసార్ట్స్ ని తక్షణం సీజ్ చేయాలని అక్కడ ఎటువంటి కార్యకలాపాలు జరగా కుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో ఏ రిసార్ట్స్ లాడ్జిల్లో బాల కార్మికులు లేకుండా, అలాగే మహిళలకు తగు రక్షణ కల్పించే లాగా చర్యలు తీసుకోవాలని ఐద్వా డిమాండ్ చేస్తుంది అన్నారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పద్మాపురం పంచాయతీ ఉపసర్పంచ్ భగత్ రామ్, గిరిజన సంఘం మండల నాయకులు రామన్న మండల కమిటీ మెంబర్ సునీత, స్వాతి బాలుడు తల్లిదండ్రులు దుక్కు, పెద్దమ్మ పాల్గొన్నారు